క్లుప్తంగా

రోడ్డు నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు


కూచింపూడిలో నిర్మించిన సీసీ రోడ్డు

పెదవేగి : కూచింపూడి గ్రామ ప్రజల దశాబ్దాల కలను దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నెరవేర్చారు. గ్రామం మధ్యలో ఉన్న ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక దుర్భరంగా మారి ప్రయాణికులు ఇక్కట్లు ఎదుర్కొనేవారు. రహదారి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అభివృద్ధికి సుమారు రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేయడంతో కూచింపూడిలో నాణ్యతాప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మించారు. అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ప్రయాణికుల అవస్థలు తొలగిపోవడంతో సీసీ రోడ్డుకు నిధులు అందించిన ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి రుణం తీర్చుకోలేనిదని గ్రామస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వాహన చోదకులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సమస్యలపై వినతుల స్వీకరణ


ఎమ్మెల్యే కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: స్పందన ఎమ్మెల్యే కార్యాలయం వినతుల సమస్యల పరిష్కారంలో అధికారులు, ఉద్యోగులు తొలి ప్రాధాన్యతనివ్వాలని త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినతులను స్వీకరించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ పెదవేగి మండల అధ్యక్షుడు జానంపేట బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పర్వతనేని నరేంద్ర ఉన్నారు.

గుణాత్మక విద్యకు కృషి చేయాలి

ఉంగుటూరు: నూతన సంవత్సరంలో గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు నిమ్మగడ్డ రవీంద్రభారతి, కె.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం యూటీఎఫ్ అధ్యక్షుడు వునుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి డాకి జోగినాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంఈవోలను మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్, జీవోల బుక్‌ను ఎంఈవోలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లు శ్రీను, కొల్లి పరమేశ్వరీ, ఉపాధ్యక్షులు హరికృష్ణ, ఆకివీడు వాణి, శివయ్య, ప్రేమ్‌కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, యుటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ వర్కర్లను ఆదుకోవాలి

గణపవరం: ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృద్ధాప్యంలో ఉన్నవారికి పింఛన్లు ఇవ్వాలని గణపవరం ఏరియా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం గణపవరంలో నిర్వహించిన సమావేశంలో పలువురు యూనియన్ సభ్యులు మాట్లాడారు. ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ ఎలక్ట్రికల్ వర్కర్లు శివయ్య, రంగారావు, నాగేశ్వరరావును యూనియన్ తరపున ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, మండల శాఖ సభ్యులు దాసు, అన్నవరం బక్కపాటి ఏసుబాబు, మంతెన ఏసు పాల్గొన్నారు.

రక్తదాత రవీంద్రప్రసాద్‌కు జాతీయ పురస్కారం

దెందులూరు: గంగన్నగూడెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే రవీంద్రప్రసాద్‌కు రక్తదాన సేవకుడిగా జాతీయ పురస్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ రవీంద్ర ప్రసాద్‌కు తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ కొండా మధుసూదనాచార్యులు, కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ వేణుగోపాలాచారి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ఆకుల భరణం మోహన్, శర్మ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేశారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తం కావాల్సిన వారు ఎవరికైనా రవీంద్రప్రసాద్‌ను సంప్రదిస్తే దాతల నుంచి రక్తాన్ని సేకరించి బాధితులకు అందించినందుకు జాతీయ పురస్కారాన్ని ఆయనకు అందజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరం


ఉంగుటూరు: వెల్లమిల్లి-2 సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలందిస్తున్న దృశ్యం


భీమడోలు: ఆగడాలలంకలో బాలికకు కళ్లజోడును అందిస్తున్న ఎంపీపీ కనమాల ఆదాం తదితరులు


భీమడోలు: శిబిరానికి హాజరైన రోగులు


భీమడోలు: కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ రెడ్డి

భీమడోలు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరమని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆగడాలలంకలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభకు సర్పంచ్ భలే రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ఉంచారన్నారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో కుటుంబానికి రూ.25 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదల ఆరోగ్య ప్రదాతగా సీఎం జగనన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో కొలువయ్యారని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రజల చెంతకే వైద్య ఆరోగ్య సిబ్బందిని పంపించి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి మాట్లాడుతూ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ విభాగాలను ఏర్పాటు చేసారు. గైనకాలజిస్ట్ డాక్టర్ డి.సునీత, గుండుగొలను పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.శ్రీలక్ష్మీ, ఆర్థోపెడిక్ డాక్టర్ రవి తేజ, ఆప్తాలమిక్ అధికారి జే వెంకట్ రెడ్డి వైద్య పరీక్షలు చేసారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసారు. శిబిరానికి 491 మంది హాజయ్యారు. అనంతరం పాఠశాలల బాలబాలికలకు వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో కళ్లజోళ్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: మండలంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. వెల్లమిల్లి-2 సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ అశ్విత, ఆర్థోపెడిక్ వైద్యుడు భానుప్రకాష్, జనరల్ వైద్యుడు ఈ.సాయి అనూష పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో 317 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

9 నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

పెదపాడు: రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పెదపాడు ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి తెలిపారు. ఈనెల 9న అప్పనవీడు 23న సత్యవోలు, 30న వసంతవాడ గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

ప్రజా ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయండి

దెందులూరు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం ఏలూరు రూరల్ మండలంలో చేయనున్న ప్రజా ఆశీర్వాద పాదయాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేద కుమారి అన్నారు. మంగళవారం దెందులూరులో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మొదటి విడత ప్రజాఆశీర్వాద పాదయాత్ర ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులందరి సమష్టి కృషితో విజవంతమైందని వారన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

భీమడోలు: పోలసానిపల్లిలో నెలకొన్న తీవ్ర మంచినీటి సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. పోలసానిపల్లి గ్రామ పంచాయతీ పదో వార్డుకు చెందిన బి.రమేష్ నీటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. దీనిపై స్పందించిన ఎస్ఈ ఎన్‌వీవీ సత్యనారాయణ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సర్పంచ్ షేక్ రహీమాబేగం మాట్లాడుతూ విద్యుత్ సమస్య కారణంగా నీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీనిపై విద్యుత్ శాఖాధికారులతో ఎస్ఈతో చర్చించారు. సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ ఎస్ఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామారావు, గ్రామ కార్యదర్శి ఎస్.ఠాగూర్, సిబ్బంది పాల్గొన్నారు.

నన్నయ యూనివర్సిటీ మహిళా క్రికెట్ జట్టు ఎంపిక


ఎంపికైన మహిళా క్రికెట్ జట్టు

దెందులూరు: సౌత్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ మహిళా క్రికెట్ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మహిళా క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు మంగళవారం సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో నిర్వహించనున్నట్లు ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ మరడాని అచ్యుతరావు అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సత్తాని యేల్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఐదు జిల్లాల నుంచి 50 మంది మహిళా క్రికెట్ క్రీడాకారులు ఎంపిక కార్యక్రమంలో పాల్గొనగా వారిలో అత్యంత ప్రతిభ కనబరిచిన 16 మంది మహిళా క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోటే నాగ మల్లేశ్వరి విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాకి సుబ్బారావు, ఆదిరెడ్డి సత్యనారాయణ, కాకా సుబ్బారావు, పీఈటీలు, ఐదు జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు నిర్మించాలి


పోలసానిపల్లిలో పాఠశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలందిస్తున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి


పెదపాడులో పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేస్తున్న ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి

భీమడోలు: ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులను త్వరితగతిన నిర్మించాలని సంబంధిత అధికారులను ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్నందున మండలంలోని నాడు-నేడు పథకంలో కొత్తగా నిర్మిస్తున్న పాఠశాలల వద్ద ర్యాంపు లేని పాఠశాలలను మంగళవారం ఆయన పరిశీలించారు. పోలసానిపల్లి-1 పాఠశాలలోని 97, 98 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. నాడు-నేడు పథకంలో కొత్తగా నిర్మిస్తున్న అదనపు తరగతి గది భవనాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాల తరగతి గదిలోకి వెళ్లేందుకు మెట్ల స్థానంలో ర్యాంకును వెంటనే నిర్మించాలని తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీని ఆదేశించారు. అదనపు తరగతి గది నిర్మాణం పూర్తయిందని, కిటికీలు, తలుపులు రావాల్సి ఉందని ఎంఈవో అయినపర్తి భాస్కర్‌కుమార్ ఆర్డీవోకు వివరించారు. పోలింగ్ కేంద్రాలున్న పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి కిటికీలు, తలుపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఓటు వేసేందుకు అవసరమైన సదుపాయాల కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో పోలసానిపల్లి, పూళ్ల, అంబర్‌పేట పాఠశాలల్లో ర్యాంపులను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలన్నారు. నియోజకవర్గంలో మిగిలిన ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండలాల్లో 10 చోట్ల ర్యాంపులను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు డి.సింహాచలం, మార్కేండేయులు, హెచ్ఎం కె.తులసి, టీచర్ కాటాక్షం, సీఆర్‌పీ రాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పెదపాడు: మండలంలోని పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం సబ్బితి నర్సింహమూర్తి తనిఖీ చేసారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. మౌలిక వసతులు విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం వంటివి తప్పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నజరాజన్ దాసు పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు పీ వెంకటేశ్వరరావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులను గుర్తించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'


భీమడోలు: ఆడుదాం ఆంధ్రలో క్రికెట్ ఆడుతున్న ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి


దెందులూరు: గోపన్నపాలెంలో కబడ్డీ పోటీ


పెదపాడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెటర్లను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి

దెందులూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని గోపన్నపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ అన్నారు. మంగళవారం గోపన్నపాలెం ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. తొలుత క్రీడాకారులను హెచ్ఎం మనోహర్, గ్రామ కార్యదర్శి స్టానిష్ బాబు, వీఆర్ఓ రామారావు పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ బ్యాట్ పట్టి ఆట ఆడిన ఆర్డీవో

భీమడోలు: ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్‌కే ఖాజావలి క్రికెట్ బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో జోష్‌ను నింపారు. క్రీడాకారులు వేసిన బంతులను ఎదుర్కొని వారిని ఉత్సాహపర్చారు. క్రీడాకారులంతా ఉత్సాహంలో ఆడి ప్రతిభను చూపి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. భీమడోలు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రలో క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం పాతూరు, సూరప్పగూడెం టీములు తలపడ్డాయి. క్రికెట్ మ్యాచ్‌ను ఆయక కొద్దిసేపు తిలకించారు. గ్రామ స్థాయిలో ఈనెల 9వ తేదీ వరకు, 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు మండల స్థాయి, 24వ తేదీ నుంచి నియోజకవర్గస్థాయిలో పోటీలు ఉంటాయని, క్రీడాకారులు చక్కగా ఆడి పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించి యువత బంగారు భవిష్యత్తుకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని గుర్తించేలా వారిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, గ్రామకార్యదర్శులు ఎస్.ఠాగూర్, ముత్తయ్య, వీఆర్వోలు వెజ్జు వినయ్, సాల్మన్‌రాజు, మార్కేండేయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెదపాడులో క్రికెట్ పోటీలు

పెదపాడు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను మంగళవారం ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి ప్రారంభించారు. అనంతరం పోటీలను నిర్వహించారు. విజేతలతో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శులు పద్మారావు, శివయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

పెదవేగి : పెదవేగి మండలం జానంపేట సమీపంలో మంగళవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందగా, వృద్ధురాలు, ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం విజయరాయికి చెందిన పూజారి నాగశైలజ, అమ్మమ్మ లేగల నాంచారమ్మతో కలిసి మంగళవారం మధ్యాహ్నం 12. 30 గంటల సమయంలో ఏలూరు ఆస్పత్రికి ఆటోలో బయలు దేరారు. జానంపేట గ్రామం దాటి గౌతమీ బ్రాందీ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి ఏలూరు వైపు నుంచి వేగంగా వేస్తున్న టిప్పర్ ఆటోను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జు నుజ్జయ్యింది.ఆటోలో ప్రయాణిస్తున్న పూజారి నాగశైలం (18) అక్కడికక్కడే మృతి చెందింది. నాగశైలజ అమ్మమ్మ లేగల నాంచారమ్మ, ఆటో డ్రైవర్ దేవదాసు శామ్యూల్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఏలూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రముఖ రైస్‌మిల్లర్ హరనాథ్ మృతి


హరనాథ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రంగనాథరాజు, ఇన్‌సెట్‌లో పెరుమాళ్ల హరనాథ్

గణపవరం: గణపవరానికి చెందిన ప్రముఖ రైస్ మిల్లర్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల హరనాథ్ (85) మంగళవారం మృతి చెందారు. ఈయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈయన 15వ ఏటనే రైస్ మిల్లింగ్ పరిశ్రమ రంగంలోకి ప్రవేశించి నేటికీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఈయన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనేక సామాజిక సేవలు నిర్వహించి, రాష్ట్రీయ ఏక్తా అవార్డు, పలు పురస్కారాలను అందుకున్నారు. జిల్లా, తాలూక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. రైస్‌మిల్లర్ పి.హరనాథ్ మృతిపై మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్ర సంతాపం తెలిపారు. మంగళవారం ఆయన గణపవరంలో హరనాథ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుప్పాల చినబాబు, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ, మండల ఆర్య వైశ్య ప్రముఖులు హరనాథ్ మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఫోన్‌లో హరనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాఠశాలలో సోషల్ ఆడిట్

భీమడోలు: గుండుగొలను-1 ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాష్ట్ర సోషల్ ఆడిట్ టీము ప్రతినిధి జి. అంజయ్య సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నుంచి పాఠశాలకు వచ్చే గ్రాంటుల వినియోగం, అధికారులు పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాలు అమలు తీరును, రికార్డులను ఆయన పరిశీలించారు. హెచ్ఎం పాశం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

దెందులూరు: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు పార్టీ కమిటీల నియామకం చేపట్టారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆళ్ళనాని సారథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కమిటీలు కృషి చేయాలని సూచించారు.

- దెందులూరు మండలం అధ్యక్షుడిగా కామిరెడ్డి వెంకట నరసింహారావు (నాని), ఉపాధ్యక్షుడిగా తలారి రామకృష్ణ, కొంగర రత్నకుమార్, ప్రధాన కార్యదర్శులు పుల్లా ప్రసాద్, కొర్రపాటి ప్రిన్సి, మేడిబోయిన రామకృష్ణ, కోశాధికారి కొండపల్లి వెంకటేష్, కార్యదర్శులుగా పెద్దిశెట్టి బసవయ్య, మొటపర్తి నాగవెంకటసత్యప్రసాద్, సరిపల్లి కుటుంబరావు, బైగాని అంకాలు, గొటికెల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వెలివల ఉదయ్‌భాస్కర్, బుద్దా అర్జున్, గారపాటి రమాదేవి, నాగబోయిన సునీల్‌కుమార్, యడ్లపల్లి వెంకట్రావు, పోతునూరి శ్రీనివాసరావు, ఐనంపూడి రాము, యడ్ల పరిశుద్ధం, తమ్మినేని వెంకటరమణ, కమ్ముల ఏసుబాబు, గుర్రం దిలీప్, కొవ్వలి రాంబాబు, మోర్ల సుబ్బారావు, నేదురు జాన్‌ప్రభాకర్, కుందేటి దుర్గారావును ఎంపిక చేశారు.
- ఏలూరు మండలం అధ్యక్షుడిగా తేరా ఆనంద్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా చెన్నకేశవుల రామశేఖర్, కొడికుల నాగశేషు, ప్రధాన కార్యదర్శులుగా సింగవరపు సూరిబాబు, గుత్తా వెంకటేశ్వరరావు, మురకాడ పరుశురామా, కోశాధికారిగా బళ్ళ స్వామిదాసు, కార్యదర్శులుగా గుర్రా సుబ్బారావు, సవిరి చెంచురాజు, పేరిచెర్ల శ్రీనివాసరాజు, మేరు జయరాజు, జయమంగళ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కోనా నాగరాజు, బలే సత్తిబాబు, సైదు మరియమ్మ, ఘంటసాల శ్రీవనిత, ఇంటి చార్లెస్, గండి బాలకృష్ణ, మేరు నర్సమ్మ, కేసరి శేషయ్య, ఘంటశాల మణికంఠ, పెనుగొండ జోషి, టేకు నాగరాజు, ముంగర భద్రాచలం, ఆర్నేపల్లి దుర్గారావు, ముద్దరబోయిన రాజేష్, రాయగడ గీత.
- పెదపాడు మండలం అధ్యక్షుడిగా అప్పన కనకదుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా ఆముదాల విజయ్‌రాజు, గునుపూడి మహేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శులు గోక శంకరరావు, వైకుంఠపు ధనుంజయరావు, మానికొండ రంగమ్మ, కోశాధికారి బోడవరపు వెంకటేశ్వరరెడ్డి, కార్యదర్శులు ఇల్లూరి సునీత, గరికిపాటి పాండురంగారావు, బల్దా ప్రసాద్, పూడి రంగఅప్పారావు, బేతాల దుర్గమ్మ, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ముంగర ఉమామహేశ్వరరావు, తమలాల శ్రీనివాసరావు, మహ్మద్ అయూబ్‌ఖాన్, మోరు కాసులు, ముంగర రమేష్, తొండూర్రు రాజేష్‌కుమార్, ఎస్‌కే మీరా, కాటూరి సుధీర్, మీసాల పైడమ్మ, కోట మహాలక్ష్మి, గోరింక జగదీష్ టైట్లర్, కొమ్మాను రాము, దొంతవాడ హరినాగబాబు, తాతా శ్రీనివాసరావు, గంగడ వెంకట్రావును ఎంపిక చేశారు.
- పెదవేగి మండలం అధ్యక్షుడిగా మొక్కరాల వెంకట సత్యవరప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కేశన సతీష్, మరీదు బాలస్వామి, ప్రధాన కార్యదర్శులు గొట్టేటి స్టాలిన్, రెడ్డి హరిప్రసాద్, యర్రా వెంకటరత్నం, కోశాధికారి తానంగి విష్ణుమూర్తి, కార్యదర్శులుగా కోడే కేశవరావు, గుంపుల రంగారావు, తొండూర్తి భారతి, ఉక్కుర్తి నాగేశ్వరరావు, మెట్టపల్లి అజయ్‌బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పండి శ్రీనివాసరావు, నిమ్మల సత్తిబాబు, సైదం సత్యనారాయణ, బొట్ల వెంకటేశ్వర్లు, ఆళ్ళ గోపాల్, బైపా ఆదాం, నెరుసు మల్లేశ్వరరావు, బొల్లే లక్ష్మణరావు, నీలం ఎర్రబాబు, పరసా శివ, చీలి అనిల్‌కుమార్, పల్లపోతు సూరి, మట్టాసాయి, బొబ్బూరి వెంకన్న, పాలా గంగరాజును ఎంపిక చేశారు.